News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :22 | ఖమ్మం | శుక్రవారం,మార్చి 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కేటీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేయ్

## బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో గంజాయి, పబ్బులు, డ్రగ్స్ వచ్చాయి: రేవంత్ రెడ్డి

- కేటీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటార్న సీఎం
- కేంద్రంతో సఖ్యత కోసమే ప్రధాని మోదీని కలిసినట్లు వెల్లడి
- ఆర్ఆర్ఆర్ కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందన్న రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో పబ్బులు, గంజాయి, డ్రగ్స్ వచ్చాయని విమర్శ
- రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమిపూజ చేసిన సీఎం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంతో వివాదం కారణంగా ఈ ప్రాజెక్టును పక్కన పెట్టిందని ఆరోపణ
- తాము అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించామన్న రేవంత్ రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ :మాజీ మంత్రి కేటీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక సూచన చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం కేటీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేయాలన్నారు. అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటారని సీఎం చెప్పారు. గత ప్రభుత్వం కేంద్రంతో అంటీముట్టనట్టు ఉండడం వల్లే నిధులు రాలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్రంతో స్నేహంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రధాని మోదీతో పాటు రక్షణశాఖ మంత్రిని కలిశామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మెట్టుదిగడంలో తప్పేముందని అన్నారు. హైదరాబాద్‌లో రామగుండం ఎలివేటడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఔటర్ రింగ్ రోడ్డు విషయమై కేంద్రం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. ఆర్ఆర్ఆర్ కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందన్న సీఎం.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పబ్బులు, గంజాయి, డ్రగ్స్ వచ్చాయని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో గంజాయి, పబ్బులు, డ్రగ్స్ వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గురువారం ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. 11 కిలో మీటర్ల పొడవుతో 6 లైన్లతో రూ. 2,232 కోట్లతో భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నా రు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... తాను ఎలివేటెడ్ కారిడార్ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల అవసరాలను మరిచిపోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కేంద్రంతో వివాదం కారణంగా ఈ ప్రాజెక్టును పక్కన పెట్టిందని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక రాజీవ్ ఎలివేటెడ్ కారిడార్ ప్రాధాన్యతను కేంద్రానికి వివరించానని తెలిపారు. మేడ్చల్ అభివృద్ధి చెందాలంటే ఇది పూర్తి కావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో నగరంలో కూడా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రెండో దశలో 75 కిలో మీటర్ల మెట్రో విస్తరణ చేపట్టబోతున్నామన్నారు.


## నేను గెలిస్తే బీఆర్ఎస్ పార్టీ మూసేస్తారా



సీకే న్యూస్ హైదరాబాద్ :కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ కేటీఆర్ కు సవాల్ విసిరారు. అయ్యా పేరు చెప్పుకొని మంత్రి అయ్యావని, అమెరికాలో చిప్పలు కడిగిన నువ్వు నన్ను విమర్శిస్తావా అని కేటీఆర్ పై బండి సంజయ్ విరుచుపడ్డారు. కేటీఆర్ అసలు పేరు అజయ్ అని కేసీఆర్ కు ఎన్టీఆర్ టికెట్ ఇవ్వకుంటే తారకరామారావు అని మార్చాదని అన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ లో తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా, గెలిస్తే బీఆర్ఎస్ పార్టీ తీసేస్తారా అని కేటీఆర్ కు సవాల్ చేశారు. మీ అయ్యను తీసుకురా

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు.. తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల నియామకం చెల్లదన్న న్యాయస్థానం
- ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ కొట్టివేత
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కెదురు

వివరాలు 2లో..

## ధరణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత... స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం

- 6 రోజుల్లోనే 76వేలకు పైగా ధరణి సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడి
- బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను హడావుడిగా తీసుకువచ్చిందని ఆరోపణ
- మార్చి 1వ తేదీ నుంచి దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ జరుగుతోందన్న మంత్రి



సీకే న్యూస్ హైదరాబాద్ : ధరణి సమస్యల పరిష్కారానికి తమ తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌తో ధరణి సమస్యలు ఒక్కొక్కటీ కొలిక్కి వస్తున్నాయన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 6 రోజుల్లోనే 76వేలకు

వివరాలు 2లో..

## అధికారంలోకి రాగానే.. 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం



సీకే న్యూస్ హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో కాం గ్రెస్ దూకుడు పెంచింది. దేశవ్యాప్తంగా యువతను ఆకట్టుకునే హామీలను ప్రకటిస్తోంది. కాంగ్రెస్ పార్టీ లీడర్ రాహుల్ గాంధీ గురువారం (మార్చి 7) యువతకు 5 ఎన్నికల

వివరాలు 2లో..







# నేడే మహాశివరాత్రి

## ప్రత్యేక ఆకర్షణతో నిలుస్తున్న 2.25 లక్షల రుద్రాక్షలతో చేసిన 45 అడుగుల మహా శివలింగం





సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని శివక్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబైనాయి. పెనుబల్లి మండలంలోని నీలాద్రీ శివాలయం నేడు జరగనున్న శివారాత్రి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి,భక్తులను అమితంగా ఆకట్టుకుంటుంది.
నేపాల్ దేశం నుంచి తెచ్చిన 2.25 లక్షల రుద్రాక్షలతో 45 అడుగుల ఎత్తుతో బోదనపు విజయ్ కుమార్ గురువు ఆద్వర్యంలో శివలింగం ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి రోజున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,ప్రాణప్రతిష్ట,పంచ ద్రవ్యాలతో అభిషేకం అనంతరం రుద్రాక్షలను భక్తులకు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా శంఖాలు, స్పటిక మాల, శ్రీ యంత్రం,గుర్రపు నాడాలు తదితర యంత్రాలను భక్తులకు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. శివుడి ఆశీస్సుల తోనే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ,చిన్ని,రాంబాబు తదితరులున్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



సీకే న్యూస్ , మార్చి 07, ప్రకాశం ప్రతినిధి :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలును గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపీడీఓ నాగేష్ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అరుణమ్మ, సర్పంచ్ తాటిపర్తి వనజ, వైస్ ఎంపీపీ షకీలా, ఎంపీటీసీ భాషిరాబాను ఆదిపోగు సుమతి లును మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి ఆడదాం ఆంధ్ర పోటీలలో ద్వితీయ స్థానం లో బహుమతి సాధించిన మహిళ కబడ్డీ జట్టు క్రీడాకారులను అభినందించారు. అనంతరం క్రీడాకారులను శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళలందరుకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ చిమట సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హాజరత్తయ్యా, ఏ.ఓ నరసింహ మూర్తి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రాఘవపురం శాఖలో మహిళా దినోత్సవం వేడుకలు...





సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 07: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రాఘవపురం శాఖలో గురువారం నాడు మహిళా దినోత్సవం వేడుక నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనంతు కే. జండగే మహిళా సంఘాల ప్రతినిధులను సన్మానించారు. 25 లక్షల రుణాల చెక్కును మహిళా సంఘాల ప్రతినిధులకు అందచే శారు. ప్రమాదవశాత్తు మరణించిన శ్రీమతి అడ్డగుల్ల లక్ష్మి ఇన్సూరెన్స్ మొత్తము 36 లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కులు ఆమె భర్త కిరణ్ కుమార్ కు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి %వీ. ఙా%. క్రిష్ణన్, ఐఓబి బ్యాంక్ చీఫ్ రీజినల్ మేనేజర్ రంజై కుమార్ మిశ్రా, బీబీనగర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కే.రామకృష్ణ, ఐఓబి బ్యాంకు మేనేజర్ కే.నరేష్, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు అధికారులు పాల్గొన్నారు.

## మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత శిబిరం



సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 07
చేగుంట మండలం .మసాయి పేట ,పోతానపల్లి గ్రామం , నందు మేడి సిటీ వారి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు,చెవి,ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో ,పంచాయతీ సెక్రటరీ మౌనిక , గ్రామ ప్రజలు పాల్గున్నారు,ఈ వైద్య శిబిరంలో 122 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 52 మందిని రిఫర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది చెప్పారు
ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు వినయ్ ,సుచిత్ర ,కావ్య , కృష్ణ మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున,సత్యనారాయణ, సౌమ్య లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లావ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డ్ భూములను కాపాడాలి...

### భూములను సర్వే చేసి కబ్జాదారులను చట్టపరంగా శిక్షించాలి...
### ఎండి జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు





సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 07: గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ముస్లిం మైనార్టీలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు భూములను రక్షించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున సామూహిక నిరసన దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ..జిల్లాలో వేలాది ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూమి అన్యాకాంతం అవుతుందని దీనిని కాపాడవలసిన జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ బాధ్యత కలిగినటువంటి వక్ఫ్ బోర్డు అధికారులు సైతం లంచాలకు మరిగి కోట్లాది రూపాయలు విలువ కలిగిన పేద ప్రజల భూమిని కబ్జాదారులకు చేస్తున్నారని అన్నారు.జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా వెంటనే స్పందించి జిల్లాలో ఉన్న వక్ఫ్ భూములపై సర్వే నిర్వహించాలని ఎక్కడ భూములు ఉన్నాయో వాటికి హద్దురాలు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు..ఈ భూములను కబ్జాదారులకు అధికారులు దాసోహం అనకుండా ఈ భూములను పేద ముస్లింల సామూహిక అవసరాలకు ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు చౌటుప్పల్ భువనగిరి పట్టణం లోని భూములు కబ్జాలు అవుతున్న అడ్డుకోలేని దద్దమ్మ వక్ఫ్ ఇన్స్పెక్టర్ హయూమ్ ఖాన్ ను వెంటనే విధుల నుండి తొలగించి పూర్తిస్థాయి అధికారి నియమించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ కో కన్వీనర్ షేక్ హమీద్ పాషా లు మాట్లాడుతూ..జిల్లాలో ఎక్కడ భూములు కబ్జాలు జరిగిన అధికారులకు ఎంత మొరపెట్టుకున్నప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి రెవిన్యూ పోలీసు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనిపై ప్రత్యేక బాధ్యత కలిగినటువంటి వక్ఫ్ బోర్డ్ అధికారులు సైతం స్పందించడం లేదని కబ్జాలు జరిగినట్లు వారికి సమాచారం ఇస్తే వచ్చి కబ్జాదారులతో మిలాఖత్ అయి లక్షలాది రూపాయలు లంచాలకు అలవాటు పడిపోయారని వారన్నారు.ఈ భూమిని కాపాడవలసిన ప్రధాన బాధ్యత కలిగినటువంటి తహసీల్దారులు తమకు ఏవి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని తద్వారా వందలాది సంవత్సరాలుగా ఉన్న ముస్లిం సమాజ ఆస్తి కర్పూరం లా కరిగిపోతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు.ఈ సామూహిక నిరసన దీక్షకు బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టుపల్లి రామచందర్ హాజరై మద్దతు తెలిపారు..అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ గారు సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం గారు పిఎన్ఎం కళాకారులు ముత్యాలు ప్రజా రక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి గహాజరై మాట్లాడుతూ..భూములను కాపాడడంలో జరిగే పోరాటాలకు తాము ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ఒక సామాజిక వర్గం ఆస్తులను కాపాడడంలో నిర్లక్ష్యం వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను విధుల నుండి తొలగించాలని కబ్జాలు చేస్తున్న భూబకాసురులపై చర్చ అయితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..అనంతరం కలెక్టరేట్ ముందు ముస్లిం దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వంట వార్పు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్కే లతీఫ్ ఎండి గౌస్ ఎండి పాషా ఎండి యూసుఫ్ ఎండి మజార్ ఎండి అజ్మత్ పాషా ఎండి మథిన్ ఎండి మక్బూల్ షేక్ ఉమర్ ఎండి ఇబ్రహీం ఎండి అహ్మద్ ఎండి జలాల్ అబ్దుల్ రెహమాన్ బండారు నరసింహ దయ్యాల నరసింహ లావుడియా రాజు వనం రాజు చెన్నా రాజేష్ ఎండి రషీద్ రహీం ఖాన్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు..

## ధరణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత...
## స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి
పైగా ధరణి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో లక్షలాది సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని మండిపడ్డారు. వీటిని పరిష్కరించేందుకు ఎమ్మార్వో స్థాయి అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను హడావుడిగా తీసుకువచ్చిందని ఆరోపించారు. అందుకే ధరణికి సంబంధించి దాదాపు రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి ఈ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ జరుగుతోందన్నారు.

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు..
## తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల నియామకంపై హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన గెజిట్‌ను కొట్టిపారేసింది. కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం మరోసారి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుని గవర్నర్ కు పంపించాలని ఆదేశించింది. మంత్రి మండలి నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉండాలని సూచించింది.

## నేను గెలిస్తే బీఆర్ఎస్ పార్టీ మూసేస్తారా

- మొదటి పేజి తరువాయి
కరీంనగర్ కు ఏం చేశానో చర్చకు సిద్ధమని, ఎంపీగా ఏం చేశానో కేసీఆర్ కు బుక్ లెట్ పంపించానని బండి సంజయ్ చెప్పారు. రాముడిని వ్యతిరేకించే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు వార్నింగ్ ఇచ్చారు. చనిపోతానని తెలిసి కూడా అయోధ్యకి పోయి కట్టడాన్ని కూల్చిన వ్యక్తిని తానని, రాముడి గుడి కట్టడం కోసం వందల మంది కార్యకర్తలు చనిపోయారని అన్నారు. కండకావరం, అహంకారం తలకెక్కి కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని, అభివృద్ధి, రామ మందిరంపై ఎన్నికల్లోకి వెళ్లేందుకు మీము సిద్ధంగా ఉన్నామని, దేవుడిని నమ్మని సన్నాసి కేటీఆర్, రాముడి గురించి మాట్లాడటానికి సిగ్గుండాలని విమర్శించారు. వేములవాడ ,కొండగట్టు, ధర్మపురి పోయి ఆలయాల అభివృద్ధి చేస్తామని కేసీఆర్ మోసం చేశాడని ఆయన ఆరోపించారు. కేటీఆర్.. నోరు హద్దులో పెట్టుకో, లేకుంటే కరీంనగర్ లో అడుగు పెట్టవని కౌంటర్ ఇచ్చాడు.

## అధికారంలోకి రాగానే..
## 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

- మొదటి పేజి తరువాయి
హామీలు ప్రకటించారు. రాజస్థాన్ లో బన్వారాలో సాగుతున్న భారత్ జోడో యాత్రలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో కలిసి యువతపై హామీల ఝల్లు కురిపిం చారు. దేశవ్యాప్తంగా మొత్తం 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు మేం గుర్తించాం.. పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. మొదటి హామీగా ఉద్యోగాల భర్తీపైనే సంతకం ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో 90 శాతం ఉద్యోగాలను నింపుతామని ప్రకటించారు. రెండో హామీగా ..రైట్ టు అప్రెంటిషిప్..గతంలో కాంగ్రెస్ హయాంలో ఉపాధి హక్కుగా ఉపాధి హామీ పథకం తెచ్చాం..అదే తరహాలో ఇప్పుడు యువతకోసం రైట్ టు అప్రెంటిషిప్ కల్పిస్తామని హామీ ఇచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి గ్రాడ్యుయేట్ లేదా డిప్లొమా హెల్డర్ ఈ హక్కుకు అర్హులు అని ప్రకటించారు. ప్రతి గ్రాడ్యుయేట్, డిప్లొమా హెూల్డర్ ప్రైవేట్ కంపెనీ లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏడాది పాటు అప్రెంటీస్ షిప్ పొందుతారని దీనికి రూ. 1 లక్ష ఇస్తామని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యువతకు సహాయం చేస్తుందన్నారు రాహుల్ గాంధీ. మూడో హామీగా..పేపర్ లీక్ లు కాకుండా పరీక్షల నిర్వహణకు ప్రామాణికమైన చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ చట్టం కింద ప్రైవేట్ కంపెనీలకు ఔట్ సోర్సింగ్ ఉండద న్నారు. నాల్గో హామీగా రాజస్థాన్ లోని అశోక్ గెహ్లోట్ ప్రభుత్వం ఆమోదించిన గిగ్ వర్కర్ల చట్టాన్ని జాతీయ స్థాయిలో అమలు చేస్తామన్నారు రాహుల్ గాంధీ. ఈ చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు నిర్దిష్ట హక్కులను కల్పిస్తుందన్నారు. అంటే రాష్ట్రంలో ఉపాధి, నమోదు, సాధారణ నిర్దిష్ట సామాజిక భద్రతా పథకాలకు అందేలా చేస్తుందన్నారు. ఐదో హామీగా 'యువ రోష్నీ పథకం'.. ప్రధాని మోదీ ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియాతో కేవలం ఇద్దరు ముగ్గురు బిలియనీర్లు మాత్రమే లబ్ధి పొందారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే యువ రోష్నీ పథకం కింద స్టార్టప్ ఫండ్ రూ. 5వేల కోట్లు కేటాయిస్తామన్నారు. ఈ నిధి ప్రతి జిల్లాలో అందుబాటులో ఉంటుందన్నారు. 2022-23 లో తాను చేసిన భారత జోడో యాత్రలో అతిపెద్ద సమస్య నిరుద్యోగం అని నిరుద్యోగం, పేపర్ లీక్ ల గురించి యువత తనకు ఫిర్యాదు చేశారని యువత సమస్యలు తీర్చడమే లక్ష్యంగా తాము ముందుకెళతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

## 10 వ తేది సిద్ధం సభను విజయవంతం చేయాలి



సీకే న్యూస్ , మార్చి 07, ప్రకాశం ప్రతినిధి : ప్రకాశం జిల్లాలో ఈ నెల 10 వ తేదీన మేదరమెట్ల లో జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలనీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గం ఇంచార్జి ఆదిమూలపు సురేష్ పిలుపు నిచ్చారు. గురువారం గంజి వారి కల్యాణ మండపంలో నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలుకు దిశా నిర్దేశం తో ,నాలుగు సంవత్సరాలు పది నెలలులో బడుగు బలహీన వర్గాలు,పేద ప్రజలు అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలును గురించి వివరిస్తారన్నారు.రాబోయే ఎలక్షన్స్ లో రాష్ట్ర ప్రజలు సంక్షేమం కోసం పొందుపరిచే అంశాలు మ్యానిపెస్టో ను రీలీజ్ చేస్తారని తెలిపారు.అందరు సమన్వయముతో పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసి జగనన్న ని అధికారంలోకి తీసుకోని రావాలని సూచించారు.ఈ చిట్టా చివరి భారీ సిద్ధం సభ కు నియోజకవర్గం,మండలం స్థాయి లోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు .ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సామంతుల రవి కుమార్, టౌన్ సర్పంచ్ తాటిపర్తి వనజా, %శ్రీ% సచివాలయం కన్వీనర్ తన్నీరు సుబ్బారావు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వై. మాధవి,టౌన్ ప్రెసిడెంట్ పటేల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోతె ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ మోతే వీరభద్ర స్వామి వారి ఆలయ దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ నందు జరిగింది...ఎండోమెంట్ అధికారుల సమక్షంలో ఆలయ నూతన కమిటీ ఎన్నిక ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు...మార్చ్ 08 న జరగనున్న శివరాత్రి సందర్భంగా మోతే జాతర స్వామి వారి కళ్యాణ వేడుక సంబంధిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు భక్తుల కొంగుబంగార మైన వీరభద్ర స్వామి యొక్క జన జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు ఎండోమెంట్ అధికారులు కమిటీ వారు చేస్తున్నారు...

ఈ కార్యక్రమంలో గుదే కృష్ణ,వేటకాని చిట్టిబాబు, కొండ రాములు, దనుగురి నాగేశ్వరరావు, వేటకాని గ్యానవతి, తోట కృష్ణ, వేటకని ప్రవీణ్, మోతె వీర భద్ర స్వామి కమిటీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపుడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీనాయకులు ఇంగువ.రమేష్ పార్టీ నేతలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**

ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాదులోని చందా నగర్ లో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఒక క్రీడా కారిని ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు, మామిడి భూమికి 74 కేజీల విభాగంలో, ఎస్ భరత్ కుమార్ 59 కేజీల విభాగంలో, ఎం వంశీ 66 కేజీల విభాగంలో వి కాశి కుమార్ 74 కేజీల విభాగంలో, మహంతి వెంకటకృష్ణ జి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) 74 కేజీల విభాగంలో, గాలి రామ్మోహన్రావు 105 కేజీలు విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, డాక్టర్ నరసింహారెడ్డి, పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించారు.

# ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహణ.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 7.**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామం నుండి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ. ఈరోజు యాదాద్రి జిల్లాలో పార్లమెంటరి స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరై భవిష్యత్తులో జరగబోయే పరిణామాలను భవిష్యత్తును ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు వివరించినారు. అందరూ ఏకధాటిగా ఉండి వర్గీకరణ కోసమే ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చి సందేశం తెలిపినారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ స్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు యువకులు నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన "మంత్రి జూపల్లి"

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక, పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా ఓబేదుల్లా కొత్వాల్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఓబేదుల్లా కొత్వాల్ కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనంతరం వారు పలు విషయాలపై చర్చించుకొని భవిష్యత్తు కార్యచరణ గురించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి తోపాటు రాష్ట్ర నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ నియోజకవర్గంలోని విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

- నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**శేఖర్ గౌడ్ రంగారెడ్డి షాద్ నగర్ నియోజకవర్గం :మార్చ్ 7(సి కే న్యూస్ )**ఈ రోజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో భాగంగా రాబోయే వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది.రైతులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించడం జరిగింది అలాగే విద్యార్థులకు పరీక్షల సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించడం జరిగింది రైతులకు, గృహ వినియోగదారులకు కొత్త కరెంటు కలెక్షన్ల విషయంలో ఎటువంటి కాలయాపన లేకుండా వెంటనే అందించాలని సూచించడం జరిగింది వివిధ మండలాలలో ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది ఈ సమీక్ష సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,విద్యుత్ అధికారులు ఏ ఈ గోపయ్య, డి ఈ యాదయ్య,ఏ డి రవీందర్, మాధవరావు మరియు వివిధ మండలాల ఏఈలు పాల్గొనడం జరిగింది

# ప్రయాణికుల రద్దీ కనుగుణంగా మణుగూరు డిపో బస్సు ల సంఖ్య పెంచాలి.

- డిపో మేనేజర్ స్పందించాలి.
- ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా విజ్ఞప్తి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,**ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మణుగూరు డిపో నుండి వివిధ ప్రాంతాలకు నడుపుతున్న బస్సుల సంఖ్య పెంచాలని మణుగూరు డిపో మేనేజర్ స్పందించాలనీ టి ఎస్ ఆర్ టి సి యాజమాన్యం కూడా తగు చర్యలు చేపట్టాలని ఐ ఎఫ్ టీ యు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నాడు వ్యక్తిగత పనిపై కొత్తగూడెం వెళ్లానని ఉదయం మణుగూరు నుండి కొత్తగూడెం మణుగూరు డిపో ఆర్టీసీ బస్సులో ఎక్స్ ప్రెస్ సర్వీస్ లో వెళ్లటానికి చాలా ఇబ్బంది పడ్డానన్నారు, నిలబడటానికి కూడా చోటు లేని పరిస్థితని ఇది ఇలా ఉండగా కొత్తగూడెం నుండి తిరిగి మణుగూరు ప్రయాణంలో కూడా చాలా ఇదే పరిస్థితి ఎదురయిందని ఆయన తమ అనుభవాలను తెలిపారు, కొత్తగూడెం బస్టాండ్ లో మధ్యాహ్నం 1-45 నుండి మూడు గంటల వరకు మణుగూరు ప్రయాణానికి బస్సులు రాలేదని ఇతర అన్ని ప్లాట్ ఫాం లకు బస్సులు వస్తున్నాయి గాని మణుగూరు డిపో బస్సు మాత్రం ఒక్కటి కూడా రాలేదని బస్టాండ్ లోకి ఏ బస్సు వచ్చినా కూడా మణుగూరు బస్సు వచ్చిందేమోనని చంటి పిల్లల్ని చంకలో ఎత్తుకొన్న మహిళలు సైతం ఆత్రుతగా బస్సుల వద్దకు ఉరకటం ఆ వచ్చిన బస్సు మణుగూరు బస్సు కాదని తెలిసి నిట్టూర్పు తో మళ్లీ వెనక్కి రావటం తమకు బాధ కలిగించింది అన్నారు కొత్తగూడెం బస్టాండ్ లో ఫ్యాన్లు కూడా తిరగక పోవడం ఆవేదన కలిగించిందన్నారు, ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలని రద్దీ కనుగుణంగా మణుగూరు రాకపోకలకు బస్సుల సంఖ్య పెంచాలని కొత్తగూడెం బస్టాండ్ లో ఫ్యాన్లు తిరిగేలా చూడాలని ఆయన అధికారులను కోరారు.

# మహిళలంతా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు రావాలి.

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న... బూర్గంపాడు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈవో సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు, కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ చేశారు పలువురు మహిళలను ఘన సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలంతా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు రావాలని గతంలో మహిళల్లో చదువుకు ఆదరణ కు దూరంగా ఉండే వారు కాలం మారిన కొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందుంటున్నారు, సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు, మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అవరోధించాలని మగవాళ్లకి దిగిటుగా అన్ని రంగాలలో రాణించాలని కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మాజీ సర్పంచ్ సిరిపురం సప్న, ఆశా కార్యకర్తలు, పలు పార్టీలకు చెందిన మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం.

- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టులు కర్తవ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సిపిఎం పట్టణ స్థాయి జనులపాలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ వారి ప్రయోజనాల కోసం పనిచేస్తుందని విమర్శించారు. మతం పేరుతో దేశ ప్రజలను విభజించి రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూస్తుందని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో కార్పొరేట్ శక్తుల నుండి వేల కోట్ల రూపాయలు లంచంగా తీసుకొని వారి ప్రయోజనాల కోసమే బిజెపి పని చేస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న భూతం బిజెపి అని అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాముడు సెంటిమెంటును ప్రజలు ముందు ఉంచి ఓట్లు దండుకోవటం బిజెపికి పరిపాటి అయింది అని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారానే ఈ దేశాన్ని రక్షించు కోగలమని అందుకు సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి ,బండారు శరత్ బాబు ,వై వెంకట రామారావు, లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతా లక్ష్మి జీవన జ్యోతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## చర్లలో నూతన మసీదును సందర్శించిన ఎమ్మెల్యే డా" తెల్లం వెంకటరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**చర్ల గ్రామంలోని నూతనంగా నిర్మించిన మసీదును సందర్శించి సుందరంగా నిర్మించిన ముస్లిము సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో సన్మానించిన ముస్లిము పెద్దలు...

ఈ కార్యక్రమంలో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కొసరాజు కుమార్ రాజా, ఎస్ డి అజీజ్, ముమ్మినేని అరవింద్, చింతా నాగబాబు, సీతాపతి రాజు, అలవాల మహేష్ నాయుడు బాలు, ఆలం ఈశ్వర్, గోసుల మురళి, యూత్ అధ్యక్ష కార్యదర్శులు కాకి అనిల్ నేత్రబోయిన చంద్రశేఖర్, సృజన్, కుక్కడపు సాయి, మరియు పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపు ఏర్పాటు గృహ యజమానులకు ఊరట.

- సుదీర్ఘకాలం తర్వాత "మన ఇసుక-మన వాహనం" అందుబాటులోకి తెస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- చాటివారిగూడెం ఇసుక ర్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,లక్ష్మీదేవిపల్లి : సుదీర్ఘకాలం తర్వాత కొత్తగూడెం కేంద్రంలో ఇసుక ర్యాంపు ప్రారంభించుకోవడంవల్ల గృహ యజమానులకు ఊరట లభిస్తుందని, ప్రభుత్వ అభివృద్ధి పనులు సైతం వేగవంతంగా జరుగు తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పరిధిలోని చాటివారిగూడెం లో "మన ఇసుక-మన వాహనం"పేరుతో ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంపును గురువారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలకు ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల నియోజకవర్గ కేంద్రంతోపాటు పరిసర గ్రామాల గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడటాన్ని గుర్తించి ఇసుక ర్యాంపు ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. స్థానికంగా ఇసుక కొనుగోలు చేసే వెసులు బాటుతో ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయన్నారు. గృహ యజమానులకే కాకుండా పరోక్షంగా వేలాది మంది భవన నిర్మాణరంగ కార్మికులకు ఉపాధి మెరుగు పడుతుందని తెలిపారు. మరిన్ని ర్యాంపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన ర్యాంపును సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. ర్యాంపు ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మండల తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చలపతిరావు , పంచాయతిరాజ్ ఏఈ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శివాని, ఎస్ ఆర్ వో రాము, ఎంపీపీ సోనా, ఎంపిటిసి గోవింద్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కూచిపూడి జగన్నాథం, స్థానికులు భూక్యా దస్రు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, మురళి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, పూనేం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎండి గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ద్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంనకు ఎం ల్ ఏ పాయంకి ఆహ్వానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం కూనవరం గ్రామంలో ఈనెల 25 వ తారీకున జరుగు ద్వజస్థంభ ప్రతిష్ట, సీతారామాంజనేయ లక్ష్మణ స్వాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంనకు రావలసిందిగా పినపాక అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుని వారి నివాసం లో గురువారం కలిసి ఆహ్వానించిన కూనవరం గుడి నిర్మాణ కమిటీ సభ్యులు.. ఈ కార్యక్రమంలో ఎం పి టి సి ల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు, ఏనిక. సమ్మయ్య, ఏనిక. కామరాజు, ముసలి. శ్రీనివాస్, వల్లభనేని. ఉపేందర్, కొమరగిరి. కాశయ్య, పాయం. శ్రీను, మందపాటి. మురళి మోహన్ రాజు,సూర్య వంశీ రాజు,బత్తుల. నాగేశ్వరావు,పాయం. నాగరాజు,వజ్జా. శివ, ఏనిక. దినేష్ తదితరులు పాల్గొన్నారు.ం

# గృహాజ్యోతి,గృహలక్ష్మి పథకాలలో అర్హులు కానీ లబ్దిదారులను తిరిగి విచారణ చేయించి గుర్తించాలి.

డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,గృహాజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు, గృహలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ మంజూరులో సాంకేతిక లోపంతో కొంతమందిని అనర్హులుగా గుర్తించారని, అట్టి వారిని తిరిగి దరఖాస్తు చేసుకొనేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. గురువారం పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు కేంద్రాన్ని కొత్వాల పరిశీలించారు. మండల పరిషత్ అధికారి విజయభాస్కర్ రెడ్డి తోపాటు సిబ్బంది తో చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజాపాలన సభలలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చారని, కొంత మందికి తెలియక పోవడం వలన, సాంకేతిక లోపాలతో, అసంపూర్తిగా దరఖాస్తులు పెట్టారన్నారు. అట్టివారికి పథకం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. వారి వద్ద నుండి సంపూర్ణమైన వ్యక్తిగత విషయాలను తీసుకొని వారికీ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల కోరారు.

ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, ఎం పి టి సి భూక్యా శంకర్, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వజ్జల రాము, తెల్లం మల్లేష్‌లి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి-గాయం గోవార్ధన్ రెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 07:స్వంత ఇల్లు లేక మండలంలోని అనేకమంది వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని గాయం గోవార్ధన్ రెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలలో మార్పులు చేసి అర్హులైన ప్రతి వికలాంగునికి మొదటిదశలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని.స్వంత స్థలం ఉన్న అందరికీ మొదటి విడతలో ఇండ్లు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని వికలాంగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అంగవైకల్యం కారణంగా సమాజంలో నిత్యం వివక్షకు గురయ్యే వీరి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుతున్నారు

# యువతి,యువకులు ఉద్యోగాలు సాధించి జీవనోపాధి పెంపొందించు కోవాలి.



- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07, నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రణాళిక ప్రకారము శిక్షణ పొంది, ఉద్యోగాలు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ యువతీ, యువకులకు సూచించారు.

గురువారం నాడు గిరిజన భవనంలో నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు కల్పించే అవగాహన సదస్సుకు ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదేశానుసారం ఆయన పాల్గొని గిరిజన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పై చదువులు చదవలేక తాము చదివిన చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాల కొరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన యువతీ, యువకులు రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు ఆన్లైన్ శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐటీడీఏ వై టి సి ద్వారా గిరిజన యువతి, యువకులకు వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కొరకు అనేక రకాల శిక్షణలు ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఇప్పించడం జరుగుతున్నందున, గిరిజన యువత ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ కు సంబంధించిన ఉద్యోగాల కొరకు రైల్వే స్టేషన్ మాస్టర్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సంబంధించిన ఉద్యోగాలకు కోటేశ్వరరావు, రాజా రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యా అర్హతలు, వయోపరిమితి, పరీక్ష విధానము, దేహ దారూఢ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్ లు, ఎస్ టి అభ్యర్థులకు వయో పరిమితీ సడలింపు, ప్రణాళిక, పరీక్ష సిలబస్ లను యువతీ, యువకులకు విపులంగా వివరించారు. అనంతరం జేడీఎం మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువత వాట్సాప్, టెలిగ్రామ్, ద్వారా అందించే స్టడీ మెటీరియల్, మోడల్ టెస్ట్, అప్డేట్స్ని ఎప్పటికప్పుడు యువతీ, యువకులు ఫాలో అవ్వాలని ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాకు దాదాపు 200 మంది గిరిజన యువతి యువకులు హాజరయ్యారని, వీరిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ కోటేశ్వరరావు, ఏ ఏ ఓ పోలీస్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రాజారావు, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది సమ్మయ్య, ప్రియాంక, సాయిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ.

**నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు.**

**రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రత్యేక స్తానం.**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీ గ్రామాల్లో రోడ్డుపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,లక్ష్మీదేవిపల్లి : కొత్తగూడెం నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ రాబోతోందని, వివిధ పథకాలతో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని రేగళ్ల, మైలారం, బంగారు చెలక, చంద్రలగూడెం తదితర గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణపనులు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడారు. ప్రజలకు మౌలిక వసతులు, పెండింగ్ సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలనుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఎన్ఆర్ఈజిఎస్, డిఎంఎఫ్, సిఆర్ఆర్ తదితర పథకాలక్రింద రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి పనులు చేపడు తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుండుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలో ఇప్పటికే సుమారు రూ. 4కోట్లకు పైగా నిధులతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా అధికారులు, ప్రజలు పర్యవేక్షించు కొవాలని సూచించారు. కార్యక్రమాల్లో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ బుక్యా సోనా, తాసిల్దార్ వరప్రసాద్, పంచాయతిరాజ్ ఏఈ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వెంకటస్వామి, ఎంపిటిసి నునవత్, గోవింద్, చలిగంటి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమ్మలయ్య, భూక్యా శ్రీనివాస్, స్థానిక నాయకులు దీటి లక్ష్మీపతి, కంటెం సత్యనారాయణ, శేఖర్, పరుపల్లి రాజు, దారా శ్రీనివాస్, కొమరం లలిత, రాజబాబు, రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఖాళీ ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 07, సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు బుధవారం నోటిఫికేషన్ జారీ అయింది. జూనియర్ మైనింగ్ ఆఫీసర్ పోస్టులు 87, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (మెకానికల్) పోస్టులు 28, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (ఎలక్ట్రికల్) పోస్టులు 21, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (సివిల్) పోస్టులు 11 , జూనియర్ ఆఫీసర్ (ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్) పోస్టులు 4 , జూనియర్ ఆఫీసర్ ( అకౌంట్స్) పోస్టులు 4 , బయో కెమిస్ట్ పోస్టులు 1, జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ పోస్టులు 12 పోస్టులు, జూనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్ 5 పోస్టులు ఇందులో ఉన్నాయని, ఈ పోస్టులకు మార్చి 20 తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం మార్చి 20 వ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్ (https://scclmines. com) చూడవచ్చని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు ఆర్సి కే.బసవయ్య తెలిపారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు అంతర్గత అభ్యర్థుల కొరకు 173 పోస్టుల కొరకు నోటిఫికేషన్ జారీ చేశామని, గత నెలలో సింగరేణి సంస్థ లో మొత్తం 321 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి తేదీ : 22.02.2024 నాడు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం విడుదల చేశామని మిగిలిన 49 పోస్టుల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఈ పోస్టులన్నీ వ్రాత పరీక్షా ఆధారముగా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్ మరియు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా వెంటనే ఏసిబి లేదా సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారికి తేలేయజేయాలని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ పేర్కొన్నారని తెలిపారు.

# చందాయి పేట ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు - తాజా మాజీ సర్పంచ్



సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 07 చందాయిపేట గ్రామ ప్రజలకు మరియు చేగుంట మండల ప్రజలకు మహాశివరాత్రి శభాకాంక్షలు.బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తాజామాజీ గ్రామ సర్పంచ్ చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు బుడ్డభాగ్యరాజ్ హిందూ మత పండుగలలో మహాశివరాత్రి ప్రశస్తమైనది. ప్రతి ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు మహాశివరాత్రి వస్తుంది.శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉంది. హిందూ పురాణాల ప్రకారం దేవతలు లేదా దేవుళ్ళు అంటే స్వర్గ లోక నివాసులు,పరమ పవిత్రులు, పూజింపదగిన వారు.హిందూ గ్రంథాల్లో వారికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. వారి గురించి ఎన్నో రకాలైన కథలు, పురాణ గాథలు, ఇతిహాసాలు ప్రచారంలో ఉన్నాయి. ఇంత మంది దేవుళ్ళు ఉన్నా పరమేశ్వరుడు ఒక్కడే. ఆయనే సృష్టి అంతటికీ మూలాధారం. ఆదిదేవుడిగా, సర్వజ్ఞుడిగా, భోళాశంకరుడిగా,పరమశివునిగా కీర్తించబడే పరమాత్మయే పరమేశ్వరుడు.అందుకే మహాశివరాత్రికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

# త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలి

- తాగునీటి సమస్యలపై అత్యవసర సమావేశంలో
- మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 07: హుజూర్నగర్ ప్రజలకి తాగునీటి సమస్య నీ అధిగమించేందుకు కావాల్సిన చర్యలను తీసుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ గేల్లి అర్చన రవి తెలిపారు కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాలకు మరియు త్రాగునీరుకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. అదేవిధంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇట్టి విషయంలో ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని వాటికి అవసరమయ్యే నిధులను వారి దృష్టికి ఈ సమావేశం ద్వారా తీర్మానం చేసి పంపుతున్నామని వారు కౌన్సిల్ కి తెలియజేయడం జరిగింది.

సమావేశంలో వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో నీటి కోసం అవసరమయ్యే అన్ని విషయాల్లో ప్రత్యేక చొరవ తీసుకొని చైర్ పర్సన్ అర్చన రవి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి వాటికి కావాల్సిన నిధులని మంజూరు చేయడం సంతోషకరమని రానున్న వేసవికాలం లో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా మంత్రి ఉత్తమ్ మరియు చైర్పర్సన్ సహకారంతో కౌన్సిలర్లు అందరము కూడా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మౌలిక వసతులకి అవసరమైన నిధులకి ప్రవేశపెట్టిన అంశాలని ఏకగ్రీవంగా కౌన్సిలర్లు అందరూ మద్దతు తెలపడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలియజేశారు.

# షాద్ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ఉమెన్స్ డే

- ముఖ్యఅతిథిగా కేశంపేట జడ్పీ టి సి విశాల శ్రావణ్ రెడ్డి




**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం :మార్చ్ 7(సి కే న్యూస్ )** షాద్ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉమెన్స్ డే పురస్కరించుకొని గురువారం పాఠశాలల్లో ఉమెన్స్ డే ని పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ మజీద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ నాగమణి కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఫెమినా మహిళ సేవ సంఘం నిర్మాకురాలు అలియా సుల్తానా లు హాజరైనారు. మన జీవితంలో ప్రతి స్త్రీ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మరియు వాటిలో అంతిమమైనది తల్లి పాత్ర ఆమె త్యాగాలు లెక్కలేనన్ని ఉంటాయి. ఆమె తన బిడ్డ సంతోషంగా చూడటం కోసం ఎన్నో త్యాగాలు చేస్తుంది మరియు మన కోసం చేస్తుంది ఒక స్త్రీ తన సౌకర్యాన్ని ఆనందాన్ని త్యాగం చేస్తూ మన జీవితంలో మన కోసం చేసే ప్రతి పని ఎల్లప్పుడూ అమూల్యమైనది అనీ ప్రశంసించబడాలి అని వచ్చిన అతితులు మాట్లాడారు.అనంతరం విద్యార్థినిల సృష్టిలో స్త్రీ యొక్క ప్రాముఖ్యత, అదే విధంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాటలతో నృత్యాలు చేసి అలరించారు.

# రోడ్ల భవనాల శాఖ మంత్రివర్యులను కలిసిన. కంచన పెల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 7.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపేల్లి గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి ఈరోజు హైదరాబాదులోని రోడ్ల భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి న్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా వారి స్వర్ణ సింహాసనమునకు 50వేల రూ" విరాళం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,**జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి ఆలయానికి 50వేల రూపాయల విరాళం అందినది. మారేళ్ళ దుర్గాప్రసాద్ రాజు, సునీత దంపతులు శ్రీ సాయిబాబా వారికి చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనమునకు (బంగారు పూతతో ) వారి సోదరుడు రాజు చేతుల మీదుగా 50వేల రూపాయలు విరాళమును ఆలయ కోశాధికారి కుంచాల రమేష్ కు అందజేశారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించారు బాబా వారి మెమెంటోను అందజేశారు. గురువారం సాయిబాబా వారికి ఉదయం అభిషేకం అర్చనలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానంలో వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మానవత హృదయంతో ఆర్థిక సహాయం అందజేత.

- యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7.** వలిగొండ మండల పరిధిలోని.వేములకొండ గ్రామానికి చెందిన . ఇంజమూరి.బిక్షం కు ఇటీవల అనారోగ్యం కారణము వలన. నడవలేని స్థితిలో ఉన్నందున.రెండు కాళ్లు పనిచేయకపోవడంతో.మానవతా హృదయంతో చలించిపోయిన.వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి 5000.వేల.రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.
అదేవిధంగా కేసిరెడ్డి రాజనర్సింహారెడ్డి జ్ఞాపకార్థం.
నీరజ వెంకటేశ్వర రెడ్డి 5000 రూపాయలు ఇంజమూరి బిక్షంకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల రాములు.వేరుపుల వెంకటేశం. రసూల్ కట్ట సత్తయ్య ఎలగందుల కృష్ణమూర్తి యాదయ్య నరసింహ పట్టేటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రి కి ప్రత్యేక బస్సులు.

**డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి .**



**సికి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**మహాశివరాత్రి ని పురస్కరించుకొని నీలాద్రి ఆలయానికి సత్తుపల్లి నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. సత్తుపల్లి నుండి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నీలాద్రికి ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. పెద్దలకు చార్జి 50 రూపాయలు పిల్లలకు చార్జింగ్ ?30 రూపాయలు గా ఉంటుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణించవచ్చునని ఆమె తెలిపారు. నీలాద్రి కి వెళ్ళు భక్తులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల నుండి ఈ బస్సులు ప్రారంభమవుతాయని అన్నారు. అదేవిధంగా విఎం బంజర నుండి నీలాద్రికి బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మేడారం జాతర సందర్భంగా అత్యధిక ఏపీకే సాధించిన డిపోగా సత్తుపల్లి సిబ్బంది ఇద్దరు డ్రైవర్లు ఎస్ ఎస్ రావు, ఎస్ ఎస్ రావు ఎస్ కే ఎన్ మీరా కండక్టర్ జీవిలు ఎంపికైనట్లు ఆమె వివరించారు. ఖమ్మం రీజన పరిధిలో ఉత్తమ మెకానికల్ ఇంజనీర్ గా సిలివేరి సాహితీ ఎంపిక చేయడంతో ఈరోజు ఖమ్మం రీజినల్ మేనేజర్ సిహెచ్ వెంకన్న చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ కండక్టర్గా జీ వరలక్ష్మి నీ కూడా సన్మానించారు.

# బీజేపీ వలిగొండ మండల నూతన అధ్యక్షులుగా బోళ్ల సుదర్శన్ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా బోళ్ల సుదర్శన్ ను జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు , బూర నరసయ్య గౌడ్, బందారపు లింగస్వామి గౌడ్,%జచీ% రెడ్డి, దంతూరి సత్తయ్య గౌడ్, ఏలే చంద్రశేఖర్ ,రాచకొండ కృష్ణ పోలు నాగయ్య గౌడ్ నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు. మందుల నాగరాజు. ఎలిమినేటి వెంకటేష్.కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, రానున్న ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం తన వంతు కృషిగా పనిచేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర జిల్లా శాఖ పిలుపుమేరకు పనిచేస్తానని వారు అన్నారు ,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు ,వీరు విద్యార్థి దశలో %ూుదీవూ% పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, మరియు విద్యార్థి హక్కుల కొరకు పోరాటం చేయడం జరిగింది మరియు బిజెపి పట్టణ అధ్యక్షుడిగా ,బీజేవైఎం జిల్లా కోశాధికారిగా ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా పలు పదవులలో పనిచేయడం జరిగిందిలి

# గాయత్రి స్కూల్లో సైన్స్ డే సందర్భంగా సైన్సు టీచర్లకు సన్మానం...



**వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7.** వలిగొండ పట్టణంలోని గాయత్రి స్కూల్ లో గాంధీ గ్లోబల్ జ్ఞాని ప్రతిష్టాను వారిచే సన్మానం. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు వారిని తయారు చేస్తున్న ఉపాధ్యాయులని సాంబశివుడిని కళ్యాణి, చైతన్య సంధ్య టీచర్స్ సన్మానించినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూరాలజిస్ట్ వెంక రెడ్డి గారు, ప్రిన్సిపల్ అనురాధ, కొంతం బిక్షపతి, పడమటి మురళీధర్ రెడ్డి, భీమిడి కవిత

# తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం సహించరానిది.

- ఆదివాసి మనోభావాలు దెబ్బతీయటమే.
- ఆదివాసి సంక్షేమ పరిషత్ కుంజా రమాదేవి ఆగ్రహం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,**స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం ఆదివాసీలను కలసివేసిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షులు కుంజా రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆదివాసీలను కించపరిచే విధంగా తెల్ల వెంకటరావు దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం ఉందని కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ నాయకత్వం ఇటువంటి అనాలోచిత విధానాలు సరైనవి కాదని ఆదివాసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ కార్యక్రమం ఉందని తక్షణమే కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ పెత్తందారులు ఆదివాసి సమాజానికి క్షమాపణ చెప్పాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్తామని ఆమె హెచ్చరించారు. ఆదివాసీలను రాజకీయంగా అనగదొక్కి ఆదివాసీల మనుగుడను కాలరాస్తున్నారని చట్టాలను ఉల్లంఘిస్తూ రాజ్య మేలుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి నుండి నేటి వరకు ఆదివాసీలను మంచిగా చేసుకొని కల్లబొల్లి మాటలు చెప్పి అభివృద్ధికి దూరం చేస్తున్నారని ఆమె తెలిపారు భద్రాచలంలో రోజురోజుకీ ఆధిపత్య కులాల ఆగడాలు పెట్రేగిపోతున్నాయని ఆదివాసి సమాజం గమనిస్తుందని ఎప్పటికైనా ఆదివాసుల తిరుగుబాటు ఉంటుందని ఆమె హెచ్చరించారు. ప్రతి రాజకీయ పార్టీలో ఆదివాసీలకు సముచిత న్యాయం జరగట్లేదని బడా బాబులదే హవా నడిపిస్తున్నారని ఇకపై చెల్లదని ఆదివాసుల యువతీ యువకులు స్వార్థపూరిత రాజకీయాలను గమనిస్తున్నారని కుళ్ళు రాజకీయాలను కడిగి వేయటానికి సమయం ఆసన్నమైందని ఆమె స్పష్టం చేశారు ఇప్పటికైనా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దహనం చేసిన పెత్తందారి కులాలు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు ఆదివాసుల దిష్టిబొమ్మ దహనాలు ఆదివాసుల పై అనుచిత వ్యాఖ్యలు ఎవరు చేసిన సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు

# భువనగిరి టి ఎన్ జి ఓ లో విద్యా వాలంటీర్ల "ఆత్మీయుల సమ్మేళనం"...

**హాజరైన విద్యా వాలంటీర్లు...**

**విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యా వాలంటీర్ల రెన్యూవల్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం... కడారి వెంకటేష్**



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 07:**విద్యా వాలంటీర్లు రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గురువారం రోజున టీఎన్జీవో భవన్ భువనగిరిలో జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున సుమారు 150 మంది విద్యా వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం జూన్ 12 నాటికి 2018-2019 విద్యా సంవత్సరంలో పనిచేసిన సుమారు 12వేల మంది విద్యా వాలంటీర్లను 2024 జూన్ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలలో రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యా వాలంటీర్ల వివరాలను రెన్యువల్ చేయాలని మరియు గతంలో పనిచేసిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిందిగా గౌరవ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కు విద్యా వాలంటీర్లు ప్రతిపాదించిన వినతి పత్రాలను విద్యా వాలంటీర్ల రాష్ట్ర అధ్యక్షులు కే సత్తయ్య ద్వారా పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రతిపాదించిన విద్యా వాలంటీర్ల రెన్యూవల్ అంశాన్ని ప్రొఫెసర్ కోదండరాం సార్ మరియు హర్షవర్ధన్ రెడ్డి %ూ=ఖ% వ్యవస్థాపక అధ్యక్షులు కి పంపించడం జరిగింది.విద్యా వాలంటీర్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కడారి వెంకటేష్ సీనియర్ జర్నలిస్టు మరియు యాదాద్రి జిల్లా పేరెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ...విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యా వాలంటీర్ల రెన్యూవల్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల తరఫున తీసుకెళ్తామని చెప్పారుచెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు %ఖ%.సత్తయ్య ,ప్రధాన కార్యదర్శి %వీ%.సైదులు యాదవ్, ఉపాధ్యక్షురాలు %+%.కవిత,%వీ%.యాకయ్య, %వీణ%.హన్సిఫ్,%ణ%.మంగమ్మ, గోపిక, పోతుగంటి సంపత్ కుమార్, ఆంజనేయులు, పుష్ప, రామ్ కిషన్, రాజయ్య,తాళ్ల రవి,రజిత, లావణ్య, శివలాల్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ రెడ్డి..

**నవీన్ రెడ్డి పేరును ఫైనల్ చేసిన బీఆర్ఎస్ అధిష్టానం**



**సికి న్యూస్ :**మహబూబ్ నగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి పేరును బీఆర్ఎస్ అధిష్టానం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్.

# గురువుకు పాదాభివందనం చేసిన గురుకుల టీచర్లు



**ఖమ్మం / తల్లాడ మార్చి 7 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన తోట కృష్ణారావు, సూదా బ్రహ్మం గురుకుల టీచర్ లు గా ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా తమ గురువు అయినా అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు జీ. సరోజినీ నీ వారు గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పాదాభివందనం చేశారు. తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి విజయలక్ష్మి ఉన్నారు.

# యూనివర్సల్ విద్యాలయం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**ఖమ్మం / తల్లాడ మార్చి 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ మండల కేంద్రంలోని యూనివర్సల్ విద్యాలయ ంలో గురువారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం శివరాత్రి పండుగ పాఠశాలకు సెలవు దినం కావటం తో మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తోలుత మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసిన ఆనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలిపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ టి కె ప్రసన్నన్, డైరెక్టర్ మరీ సోఫియా,ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్, నగేష్,వై అరుణ, నాగమణి,లావణ్య, జాన్సీ, బీజాన్, కటికి కృష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు

# శివనామ స్మరణం ....సర్వపాప హరణం




## నేడు మహాశివరాత్రి పర్వదినం....

మహాశివరాత్రి ఒక హిందువుల పండుగ. దేవుడు శివుడుని భక్తితో కొలుస్తూ జరుపుకుంటారు. ఇది శివ,దేవేరి పార్వతి వివాహం జరిగిన రోజు. మహా శివరాత్రి పండుగను 'శివరాత్రి' అని కూడా ప్రముఖంగా పిలుస్తారు. (అంతేకాక శివరాత్రి, సివరాత్రి, శైవరాతిరి, శైవవరాత్రి,, శివరాతిరి అని కూడా పలుకుతారు) మరికొందరులి ' శివుడి యొక్క మహారాత్రి', అని లేదా శివ, శక్తి యొక్క కలయికను సూచిస్తుంది అని అంటారు.

హిందూ మతం పండుగలలో మహాశివరాత్రి ప్రశస్తమైనది..ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉన్నది.

ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి. ఆవేళ కూడా ప్రార్ధనలు చేసినప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది.దీన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు.

శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం....ఉదయానే లేచి తలస్నానం చేసి పూలూ ఫలాలతో శివునికి పూజ చేస్తారు.ఈరోజున ప్రతి దేవాలయమూ కిక్కిరిసి ఉంటుంది.ఇక శివాలయాల సంగతి చెప్పనవసరమే లేదు. ఇసుక వేస్తే రాలనట్టు భక్తుల రద్దీ కనిపిస్తుంది..అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధిస్తారు.మరి ఉపవాసం మరియు జాగరణ ఉండాలని కోరుకొనేవారు అంత కంటే ముందు శివరాత్రి యొక్క ఉద్భవ చరిత్ర గురించి తెలుసుకోండి....

### శివరాత్రి ప్రాశస్థ్యం

పురాణాల్లో ఈ పండుగ యొక్క ఉద్భవం గురించి వర్ణించే అనేక కథలు మరియు ఇతిహాసాలు ఉన్నాయి. ఒక కథ ప్రకారం,సముద్ర మదన సమయంలో ఒక విషపు కుండ సముద్రం నుండి ఉద్భవించింది.ఈ విషం మొత్తం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని దేవతలు మరియు రాక్షసులు భయభ్రాంతులయ్యారు.వారు సహాయం కోసం శివుని వద్దకు వెళ్లారు.దాని చెడు ప్రభావాల నుండి ప్రపంచాన్ని రక్షించటానికి శివుడు ఆ విషాన్ని త్రాగినాడు. కానీ ఆ విషాన్ని మింగకుండా గొంతులో ఉంచుకున్నాడు. దాంతో అయన గొంతు నీలంగా మారింది. నీలం కంఠం ఉండుట వలన ఆయనను నీలకంఠ అని కూడా పిలుస్తారు. శివుడు ప్రపంచాన్ని కాపాడిన సందర్భంలో ఈ శివరాత్రి వేడుకను జరుపుకుంటున్నారు...

శివ పురాణంలో మరొక కథ ప్రకారం, హిందు దేవతలు అయిన బ్రహ్మ,విష్ణు ఒకానొక సమయంలో,వారిలో ఎవరు గొప్ప అనే విషయంలో ఇద్దరి మధ్య పోరాటం జరిగింది. యుద్ధం యొక్క తీవ్రతను చూసి ఇతర దేవతలు భయపడి శివున్ని మధ్యవర్తిత్వం చేయమని కోరారు.వారి పోరాటం వ్యర్థము అని తెలియ చెప్పటానికి,శివుడు బ్రహ్మ మరియు విష్ణువు మధ్య లో ఒక అగ్నితో కూడిన భారీ స్థంభం ప్రత్యక్షం చేసెను.వారి ఆధిపత్యంను నిరూపించుకోవటానికి ఆ స్థంభం యొక్క ప్రారంభం,ముగింపు కనుగొనాలని చెప్పెను. బ్రహ్మ హంస రూపంలో పైకి మరియు విష్ణువు వరాహ రూపంలో కిందికి వెళ్ళెను. కానీ దానికి ఎటువంటి పరిమితి లేదు. వారు వేల మైళ్ళ దూరంను శోదధించినా కూడా వారు ముగింపును కనుగొనలేదు.

పైకి వెళ్ళుతున్న బ్రహ్మకు,కేటకి పుష్పం కిందకి ఎగురుతూ కనిపించెను. ఆ పువ్వును ఎక్కడి నుంచి వచ్చావని అడిగితే, మండుతున్న స్థంభం ఎగువన తనను సమర్పించారని కేటకి తెలిపెను.పైన పరిమితిని వెతకలేక బ్రహ్మ తన శోధన పూర్తి అయిందని సాక్షిగా పుష్పంను తీసుకోవాలని నిర్ణయించుకొనెను.ఆ సమయంలో,శివుడు కోపంతో తన నిజమ్మైన రూపాన్ని బహిర్గతం చేసెను. బ్రహ్మ అబద్ధం చెప్పినందుకు శిక్ష విధించెను. ఎవరు బ్రహ్మను పూజించరని శివుడు శాపం ఇచ్చెను. కేటకి పుష్పంను కూడా ఎటువంటి ఆరాధనకు సమర్పించకుండా నిషేధించారు.

### మహాశివరాత్రి రోజు ముఖ్యంగా పాటించవలసినవి మూడు

శివరాత్రి రోజు పగలంతా ఉపవాసం ఉండి, మనస్సును దైవ చింతన గావిస్తూ రాత్రి సమయంలో శివుడి అనుగ్రహం కొరకు నిదర పోకుండా (జాగరణ)తో మేలుకొని భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, పూజలు, భజనలు చేస్తారు. అందుచేత శివరాత్రిగా పిలవబడుతుంది. ఇది హిందువులకు ముఖ్యంగా, శైవులకు అత్యంత పుణ్య ప్రదమైన రోజు. మహశివరాత్రిని హిందువులు ఏంతో గొప్ప పర్వదినంగా జరుపుకొని శివున్ని కొలిచి తరిస్తారు..

### మహాశివరాత్రి రోజు

1)ఉపవాసం ఉండటం2) రాత్రి జాగరణ చేయడం 3) శివనామ స్మరణతోఅభిషేకాలు చేయడం.

శివుడు లింగోద్భవ మూర్తిగా అవతరించడానికి ఒక పురాణ కథ ఉంది.ఒకానోక రోజు బ్రహ్మ, విష్ణువుల మధ్య మాట మాట పెరిగి వారీరువురిలో ఎవరు గొప్పో అని తేల్చుకోవాలనుకున్నారు. విషయంలో సయోగ్యత పొందక వాదన తారాస్థాయికి చేరింది.

ఇద్దరిలో ఎవరూ తగ్గలేదు ఇదంతా చూస్తున్న శివుడు వారికి తన శక్తిని చూపించాలని మాఘ మాస చతుర్ధశి తిధి రోజు ఇద్దరికీ మధ్య జ్యోతిర్లింగ రూపం దాల్చాడు.బ్రహ్మ,విష్ణువులు లింగాకారంలో ఉన్న ఆశివుని యొక్క ఆది,అంతం తెలుసుకోవలని విష్ణువు వరాహ రూపం ధరించి లింగాకారంలో ఉన్న శివలింగ అడుగు భాగాన్ని వెతుకుతూ వెళ్ళాడు.మరోవైపు బ్రహ్మ తన హంస వాహనమెక్కి ఆకాశమంతా తిరుగడం ప్రారంభించాడు.

వీరిద్దరూ ఎంత ప్రయత్నించినా ఆ లింగం యొక్క మొదలు,చివర ఎదో అని తెలియక వెతుకుతూ అలసిపోయారు.చివరికి ఇక లాభం లేదనుకుని ఇద్దరు కలసి శివుని వద్దకు చేరుకొని మేము నీ శక్తిని తేల్చుకోలేక పోతున్నాము అని అడగగానే శివుడు చిరునవ్వు నవ్వి మీలో ఎవరు గోప్ప అనే పోటీతో వాదోప వాదనతో ఉన్నదానిని గమనించి మీ పోటీని తగ్గించడానికి నేను ఈ లింగాకారంగా అవతరించాల్సి వచ్చింది అని వారికి నిజరూపంతో వివరించి చెబుతాడు.అపుడు బ్రహ్మ విష్ణువులు శివుడి ఆధిక్యతను గ్రహించి పూజించి కీర్తిస్తారు.ఆ రోజే మహాశివరాత్రి అయినదని పురాణం కథనం...

### శివరాత్రే యోగరాత్రి.

శివరాత్రికి రోజు కొన్ని ప్రత్యేక నియమాలు విధించారు.

1. ఉపవాసం

శివరాత్రికి చేసే ఉపవాసానికి, జాగరణకు విశేష ప్రాధాన్యం ఉంది. శివరాత్రి అందరూ ఉపవాసం చేయాలని శాస్త్రం చేయాలి. చిన్నపిల్లలకు, ముసలివాళ్ళకు, అనారోగ్యంతో బాధపడేవాళ్ళకు, గర్భవతులకు, ఔషధసేవనం చేయాల్సిన వాళ్ళకు మినహాయింపు ఇచ్చింది శాస్త్రం.ఉపవాసం ఉండే ముందు రోజు, ఉపవాసం మరుసటి రోజు మాంసాహారం, గుడ్డు మొదలైనవి తినకూడదు,మద్యపానం చేయకూడదు.ఎలాగూ ఉపవాసం చేస్తున్నాం కదా, ఉదయం లేస్తే ఆకలి తట్టుకోవడం కష్టమని, ఆలస్యంగా లేస్తారు కొందరు. అలా చేయకూడదు.ఉపవాసం ఉండేరోజు ఉదయం సూర్యోదయానికి ముందే నిద్రలేచి,తలపై నుంచి స్నానం చేసి, ఈ రోజు నేను శివునకు ప్రీతికరంగా శివరాత్రి ఉపవాసం చేస్తున్నాను అని సంకల్పం చెప్పుకోవాలి. ఉపవాసం అనే పదానికి అర్థం దగ్గరగా ఉండడం అని. భగవంతునికి మనసును, ఇంద్రియాలను దగ్గరగా జరపడమే ఉపవాసం. ఆరోగ్యపరంగా చూసినప్పుడు ఉపవాసం శరీరంలో ఉన్న విషపదార్థాలను తొలగించడంతో పాటు శరీరంలో ప్రాణశక్తిని, ఇంద్రియ నిగ్రహాన్ని పెంచుతుంది. మరీ నీళ్ళు కూడా తాగకుండా ఉపవసించమని ఎవరు చెప్పలేదు.అలా చేయకూడదు కూడా. ఎందుకంటే శరీరాన్ని కష్టపెడుతూ, భగవంతుని వైపు మనసును తిప్పడం కష్టం.

2. జీవారాధాన

అట్లాగే మీరు ఉపవాసం ఉన్నప్పుడు ఎంత బియ్యం, ఇతర ఆహారపదార్థాలు మిగిలుతాయో, వాటిని ఆకలితో ఉన్న పేదలకు పంచాలి. అష్టమూర్తి తత్వంలో శివుడు లోకంలో జీవుల రూపంలో సంచరిస్తూ ఉంటాడు.అన్నార్తుల ఆకలిని తీర్చడం కూడా ఈశ్వరసేవయే అవుతుంది. అందుకే స్వామి వివేకానంద 'జీవారాధానే శివారాధాన' అన్నారు. ఉపవాస నియమాలు కూడా అవే చెప్తాయి.

శివరాత్రి రోజు ప్రకృతిలో ఉన్న శివశక్తిని శరీరం గ్రహించాలంటే, వెన్నును నిటారుగా పెట్టి కూర్చోవాలి. అంటే కూర్చునే సమయంలో ముందుకు వంగి కూర్చోవడం లాంటివి చేయకుండా, మీ వెన్నుపూస నిటారుగా ఉండేలా కూర్చోవాలి, నిలబడాలి.

3. మౌనవ్రతం


శివరాత్రి రోజు చేసే మౌనవ్రతం చాలా అద్భుత ఫలితాలను ఇస్తుంది. మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. మౌనం అనగానే నోరు మూసుకుని కూర్చోవడం అని భావించవద్దు. వ్రతంలో త్రికరణములు (మనోవాక్కాయములు) ఏకం కావాలి. మనసును మౌనం ఆవరించినప్పుడు మౌనవ్రతం సంపూర్ణమవుతుంది. అందువల్ల అనవసరమైన ఆలోచనలను, వాదనలను కట్టిపెట్టి, మనసును శివుని పై కేంద్రీకరించాలి. అవసరమైతే శివాలయానికి వెళ్ళండి, అక్కడ రుద్రాభిషేకం చేస్తారు. రుద్రం ఒకసారి చదవటానికి అరగంట పడుతుంది. మీరు అభిషేకం చేయించుకోకపోయిన ఫర్వాలేదు,శివాలయంలో ప్రశాంతంగా కళ్ళు మూసుకుని కూర్చుని,పండితులచే చదవబడుతున్న రుద్రనమకచమకాలను వినండి. ఆ తర్వాత వచ్చే ఫలితాలను చూడండి.శివుడి ముందో, ఆలయంలోనో కాసేపు కన్నులు మూసుకుని మౌనంగా కూర్చోండి.

4. అభిషేకం

శివుడు అభిషేక ప్రియుడు. శివుడికి కాసిన్ని నీరు పోసిన, సంతోషంతో పొంగిపోతాడు. శివరాత్రి నాడు అందరూ వర్ణ, లింగ, జాతి, కుల భేధం లేకుండా శివుడిని అర్చించడం వలన, అభిషేకించడం వలన సదాశివుని అనుగ్రహంతో జీవితానికి పట్టిన పీడ తొలగిపోతుంది.

5. జాగరణ

శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివతత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది.




6. మంత్ర జపం

శివరాత్రి మొత్తం శివనామంతో, లిఓం నమః శివాయ అనే పంచాక్షరీ మహామంత్ర జపం/స్మరణతో జాగరణ మీలో నిక్షిప్తమై ఉన్న అనంతమైన శక్తిని జాగృతం చేస్తుంది. శివోహం అనే భావనను కలిగిస్తుంది.లి శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి ...

వ్యాసకర్త: పోతుగంటి సంపత్ కుమార్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్, యాదాద్రి భువనగిరి జిల్లా.

# వ్యాయామ నిరుద్యోగ ఉపాధ్యాయుల నిరసన దీక్ష

- "తక్షణమే మెగా డీఎస్సీ లో 1600 పోస్టులు పెంచాలి"
- " స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ : రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటీ వినోద్"

**"ఖమ్మం సీకే న్యూస్"**యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఖమ్మం లో తెలంగాణ పభుత్వం ఇటీవల ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్లో 182 పోస్టులు వేయడం జరిగింది . తెలంగాణ మొత్తం మీదగా 1600 పోస్టులు ఖాళీగా ఉండగా 182 పోస్టులకే నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయామ విద్య నిరుద్యోగులు ఏకమై ప్రజపలనాలో ధరకాస్తు చేసిన, ఎంతో మంది మంత్రులను కలిసిన, ముఖ్యమంత్రి ఇంటికి వెళ్ళిన పిఎ జైపాల్ రెడ్డి అడ్డుకున్నారు, ప్రయోజనం లేక ఈరోజు 500 మందితో ర్యాలీ చేసి ఖమ్మం జిల్లా వేదికగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీతో వెళ్లి నిరసన దీక్ష చేయడం జరిగింది. తక్షణమే ముఖ్యమంత్రి గ స్పందించి వారి యొక్క వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను పెంచాలని కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు హరీష్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు ఉంద్రాతి లెనిన్ , కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వంశీ కృష్ణ , స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా నాయకులు బలరాం, తిరుపతి ,కార్యకర్తలు తదితరులు




పాల్గొనడం జరిగింది..

# ఘనంగా ఎలిమినేటి మాధవరెడ్డి 24వ వర్ధంతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం గ్రామము లో దివంగత నేత మాజీ మంత్రివర్యులు శ్రీ ఎలిమినేటి మాధవ రెడ్డి గారి 24వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన మాధవరెడ్డి అభిమానులు మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమములో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచులు కాసుల కృష్ణ, కీసారి రాంరెడ్డి,తాడురి యాదగిరి మరియు గ్రామస్థులు చంద్రారెడ్డి,జక్కల వెంకటేష్,మల్లారెడ్డి,గంగిరెడ్డి,రామచంద్ర,రంగారెడ్డి,వెంకటేష్, లింగారెడ్డి,మల్లేష్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన 4వ తరగతి ఉద్యోగుల సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చి 07,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పినపాక డివిజన్ అధ్యక్షులు జి నరసింహారావు, రాష్ట్ర సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ ఆదేశాను సారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి 4వ తరగతి ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. గతంలోలా కాకుండా ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతగా సి ఎం పాలభిషేకం చేశామని ఉద్యోగులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్కే సాదిక్ పాషా, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, వెంకటేశ్వరావు, చిరంజీవి, రవి, లచ్చరం, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హొటల్ సిగ్దిం M5 బిర్యాని హొటల్ ఘనంగా ప్రారంభోత్సవం



**సికె న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్**
డివిజన్ పరిధిలోని టీకేఆర్ కమాన్ వద్ద ఈరోజు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ సిగ్దిం%వీ%5 బిర్యాని హొటల్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సుచి సుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే ధరలో అందించాలని నిర్వాహకులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో హొటల్ నిర్వాహకులు మునీర్ , అత్తర్ , హర్పిత్ కాయిజ్ స్థానిక నాయకులు గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,సయ్యద్ పషా, మమత ,మల్లేష్ గౌడ్ కార్తీక్ సర్వాచారి తదితరులు పాల్గొన్నారు

# రాజపేట మండలంలో సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ రాజాపేట(మహామ్మద్ జహంగీర్) మార్చి 7 :** రాజాపేట మండలంలోని పుట్టగూడెం, నరసాపురం, రాజపేట గ్రామాలలో సిసి రోడ్లను ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య ప్రారంభించారు. గురువారం సిసి రోడ్ల ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని మిగతా సమయంలో కేవలం అభివృద్ధి పైనే దృష్టి సారిస్తానని ఆయన చెప్పారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డప్పు చప్పులతో స్వాగతం పలికి బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐదేని నవీన్ కుమార్, నమిల అధ్యక్షులు బత్తిని సుధాకర్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల శాఖ అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, నమిల కేదారి, మేడిశెట్టి సురేందర్, జడ్పిటిసి చామకూర గోపాల్, బొద్దుల నగేష్, నాగిర్తి రాజిరెడ్డి, గోలనకొండ బిక్షపతి, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నింజా నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.


CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
శుక్రవారం | తెలంగాణ
8 మార్చి 2024
cknews@gmail.com


Follow:
@cknews

# ఉప్పరిగడ్డ గ్రామంలో ప్రధాన రోడ్డు లొల్లి.

- పదవి కాలం ముగిశాక రోడ్డు నా పట్టా పొలం అంటూ
- అధికారంలో ఉన్నప్పుడు ప్రజల రోడ్డు
- మాజీ సర్పంచ్ భర్త చందులాల్ నాయక్ తీరు




AD-INTERIM INJUNCTION ORDER
IN THE COURT OF THE I ADDL.JUNIOR CIVIL JUDGE AT SHADNAGAR
Dated, this the 02nd day of March, 2024
Present:- Sri Dheeraj Kumar Damera,
I Addl. Junior Civil Judge,
Shadnagar.
I.A.No. 62 OF 2024
IN
O.S.No. 75 OF 2024
Between:-
V. Chandulal S/o Jaya Ram, Age: 38 years, Occ: Business, R/o H.No. 2-90, Upparigadda village, Farooqnagar Mandal, Ranga Reddy District.
... Petitioner/Plaintiff.
And
Bobiligama Neelama and 5 others
... Respondents/Defendants.
To
1. Bobiligama Neelamma W/o Late Yadaiah, Age: 45 years, Occ: Housewife, R/ H. No. 3-63, Uppariguda village, Farooqnagar Mandal, Ranga Reddy Dist.
2. Edla Tirupataiah S/o Ramulu, Age 40 years, Occ: Agriculture, R/ H.No. 3-58, Uppariguda village, Farooqnagar Mandal, Ranga Reddy Dist.
3. Sora Ambaiah S/o Late Kistaiah, Age 48 years, Occ: Agriculture, R/ H.No. 3-50, Uppariguda village, Farooqnagar Mandal, Ranga Reddy Dist.
4. Uppariguda Padmama W/o Late U Chandraiah, Age 60 years, Occ Housewife, R/o H.No. 3-35, Uppariguda village, Farooqnagar Mandal, Rang Reddy Dist.
5. Kasulavada Pentaiah S/o late Chennaiah, Age 40 years, Occ: Agricultur R/o H.No. 3-51, Uppariguda village, Farooqnagar Mandal, Ranga Reddy Dis
6. Uppariguda Raju S/o Late Ashanna, Age 38 years, Occ: Agriculture, R/ H.No. 3-52, Uppariguda village, Farooqnagar Mandal, Ranga Reddy Dist.
& & &
Upon motion made unto this court by Sri N. Venugopal Rao, counsel for Petitioner/Plaintiff and upon perusing the plaint, documents filed and upon reading the affidavit filed in support of the petition and upon hearing the arguments of said Advocate, THIS COURT DOTH ORDER THAT AN EXPARTE AD-INTERIM INJUNCTION is granted in favour of the Petitioner/Plaintif restraining the respondents/Defendants No. 1 to 6 from interfering with the peaceful possession of the petition schedule property till filing of counter.
The Next date of hearing is : 28-03-2024
Given under my hand and seal of this court on this the 02nd day of March 2024
I ADDL. JUNIOR CIVIL JUDGE,
SHADNAGAR.



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం :మార్చ్ 7(సి కే న్యూస్ )** అధికారంలో ఉన్నప్పుడు ప్రజలందరి రోడ్డు అని ప్రభుత్వ నిధులతో మరమ్మతులు చేపట్టి చేపట్టాడు. మాజీ సర్పంచ్ పదవి ముగిశాక ప్రధాన రహదారి నా పట్టా పొలం అంటూ ఆరుగురికి కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ల కాపీలను అందజేసిన ఓ అక్రమార్కుడు. గ్రామస్తులు వివరాల ప్రకారం వివరాల్లోకి వెళితే... ఫరూఖ్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ ఎదుట గత కొన్ని సంవత్సరాల నుండి ప్రధాన రహదారి గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. గత మాజీ సర్పంచ్ భర్త చందులాల్ నాయక్ టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సీసీ రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం కోసం నిధులు మంజూరు చేయించి మరమ్మతులు చేపట్టాడు. చెట్లు నాటించాడు. పదవి కాలం ముగిసాక నా పట్టా పొలం అంటూ కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ల కాపీ తో పలువురిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్డు మంజూరు అయింది. రోడ్డు వేసే తరుణంలో నా పట్టా పొలం అంటూ పలువురికి నోటీసులు జారీ చేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ప్రథమ పౌరుడిగా మేలు చేయాల్సిన సర్పంచే ఇలా అక్రమాలకు ఒడిగడితే ఏలా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఫరక్ నగర్ మండల తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యను పరిష్కరించాలని మొరపెట్టుకున్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని అట్టడుగు చేరుకుంది.నేడు అబివృది చేస్తుంటే ఆడుకుంటున్నాడు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన మాజీ సర్పంచ్ భర్త చందులాల్ పై అక్రమాలను సమగ్రంగా విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామ పంచాయతీ ఎదుట మంజూరైన సీసీ రోడ్డు ను పూర్తిచేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**మాజీ సర్పంచ్ వివరణ కోరగా**

ఫరూఖ్ నగర్ మండలం ఉప్పరి గడ్డ నుండి జైరాం తండా వరకు రోడ్డు సమస్య ఉందని తనకున్న పట్ట పొలంలో 10 ఫీట్ల రోడ్డును ఇవ్వడానికి అంగీకారం తెలిపాడు. అలాగే మిగతా పట్టా దారులు కూడా 10 ఫీట్ల రోడ్డు విడిచి పెట్టాలని అంటున్నాడు. బీటీ రోడ్డు నిర్మించాలంటే 20 ఫీట్ల మేర స్థలం ఉండాలని దానికి మొత్తం నా పట్టా పొలంలో విడిచి పెట్టాలంటే కుదరదని స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తాను గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తనకు ఆనుకొని బీసీ ఎస్టీ వారి భూములు ఉన్నాయని వారందరూ కూడా ఏ అభిప్రాయంతో 10 ఫీట్ల మేర రోడ్డుకు ఇవ్వడానికి అంగీకారం ఇస్తే తాను కూడా పది ఫీట్ల రోడ్డు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టీకరణ చేశారు.

# మీసాల రామన్న స్టూడియోలో "పిలిచినా పలకవేమయ్యా ఓ జంగమయ్యా" పాట ఆవిష్కరణ

- మీసాల రామన్న స్టూడియో ఆధ్వర్యంలో ఇంకా అనేక భక్తి పాటలు రావాలి
- కొల్లాపూర్ నియోజక వర్గ మరియు వీపన గండ్ల గ్రామ ప్రజా ప్రతినిధులు
- మీసాల రామన్న స్టూడియో ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో పాటలు అందిస్తాను




**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని మీసాల రామన్న స్టూడియో ఆధ్వర్యంలో శ్రీశైలం మల్లన్న పై రెండవ వ పాటను వీపన గండ్ల గ్రామ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో "పిలిచిన పలకవేమయ్యా ఓ జంగమయ్య" అనే పాట సీడి నీ గురువారం ఆవిష్కరణ చేయడం జరిగిందని మీసాల రామన్న ఒక ప్రకటనలో తెలిపారు. వీపనగండ్ల మండల కేంద్రంలో మీసాల రామన్న స్టూడియో ఆధ్వర్యంలో శివరాత్రిని పురస్కరించుకొని భక్తి పాటలు ప్రజలకు శివ స్వాములకు అందిస్తున్నందుకు, మీసాల రామన్న ను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అభినందించారు. ప్రతి ఒక్కరూ మీసాల రామన్న స్టూడియో చానల్లో సబ్స్క్రైబ్ చేసుకొని ఆదరించాలని నియోజకవర్గ ప్రజలను మీసాల రామన్న కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గంగిరెడ్డి, ఎత్తు కృష్ణయ్య, మంత మల్లయ్య, వెంకట్ రెడ్డి, సిహెచ్ వెంకటయ్య, తెలుగు నరసింహ, సంగెం వెంకటయ్య, బాల్ రెడ్డి, ఆశన్న, సాయిబాబు, శాంతయ్య, బాలేశ్వరయ్య, మహేష్, ఉందేకోటి కృష్ణయ్య, జర్నలిస్ట్ కృష్ణయ్య, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**సికే న్యూస్ అడ్డగూడూర్పి ప్రతినిధి(రాజు )మార్చి07:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుగా చెడే హరీష్, ఎం ఈ ఓ సాహితి, డీఈఓ గా శ్రావ్య, కలెక్టరు గా వైష్ణవి, ఎమ్మెల్యేగా ఎల్లంల వంశీ, వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వై శ్యామ్, కుమార్ ఉపాధ్యాయులు యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు

# అన్ని రంగాలలో మహిళలు తక్కువ కాదని నిరూపిస్తున్నారు...





- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 07:** మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు.మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాడు భువనగిరి లోని లింగ బసవ ఫంక్షన్ హాలులో జిల్లా మహిళా శిశు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకలలో మహిళా ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాలు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, వివిధ కార్యాలయాల మహిళా ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని, ఇది ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ముందు చూపుతో కల్పించిన హక్కు అని అన్నారు. బ్రిటిష్ కాలంలో శ్రీమతి సావిత్రి బా పూలే విశేష కృషి చేసి మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేయడం వలన మహిళలకు మంచి అవకాశాలు వచ్చాయని, ప్రతి రంగంలో మహిళలు ఉన్నారని తెలిపారు. మహిళల భద్రత కోసం భ్రూణ హత్యలకు, లింగనిర్ధారణకు వ్యతిరేక చట్టాలు వచ్చాయని, అలాగే ఫోక్సో చట్టం తదితర అనేక చట్టాలు రక్షణగా ఉన్నాయని తెలిపారు.పురుషునలతో పాటు మహిళలు ఆర్మీలో ఉన్నారని, దేశరక్షణలో పాలుపంచుకుంటున్నారని, విమానయాన రంగంలో విశేషంగా ఉన్నారని, పర్వతారోహణ చేస్తున్నారని, మన జిల్లాకు చెందిన పర్వతారోహకురాలు అన్వితారెడ్డి గర్వకారణంగా ఉన్నారని, అంతే కాక స్థానిక సంస్థలలో మహిళలు ప్రజాప్రతినిధులుగా విశేస సేవలు అందిస్తున్నారని,నాయకత్వ లక్షణాలు కనబరుస్తున్నారని అన్నారు. మనం పిల్లల్ని పెంచే విధానంలో మహిళల పట్ల గౌరవం పెరిగేలా నేర్పాలని అన్నారు.అని రంగాలలో మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని అన్నారు.మహిళల రక్షణ, హక్కులపై, ప్రభుత్వాలు కల్పిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలపై వక్తలు వివరించారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ బండారు జయశ్రీ, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, రాజపేట ఎంపీపీ గోపగాని బాలమణి,ఆత్మకూరు ఎంపీపీ తండ మంగమ్మ. యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూర అనురాధ, భువనగిరి జడ్పిటిసి బీరు మల్లయ్య, వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ, భువనగిరి ఒకటో వార్డు కౌన్సిలర్ ఎల్లమ్మ ,9వ వార్డు నల్ల మాసు సుమ, వైస్ ఎంపీపీ వలిగొండ బాతరాజు ఉమ,ఎన్జీవో డాక్టర్ ప్రమీల,జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓలు స్వరాజ్యం,జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కోట రూపురేఖలు మారుతాయి....





**దశాబ్దపు కల నెరవేరబోతున్నది....**

**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 07:** భువనగిరి కోట రూపురేఖలు మారుతాయని, దశాబ్దపు కల నెరవేరబోతున్నదని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.గురువారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో లికేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.0 కార్యక్రమం క్రింద భువనగిరి కోట మొదటి దశ అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...భువనగిరి కోట అభివృద్ధి పనులకు సంబంధించి దశాబ్దపు కల నెరవేరుతున్నదని, భువనగిరి కోట అభివృద్ధికి స్వదేశీ దర్శన్ 2.0 క్రింద కేంద్ర ప్రభుత్వం 118 కోట్లు కేటాయిస్తూ మొదటి దశ పనులకు గాను 69 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీటిలో రోప్ వే, రోడ్లు, పార్కింగ్ వసతులు, ప్రారంభ ద్వారం, పర్యాటకులకు వసతులు, హరితవనాలు, విశ్రాంతి భవనాలు, సౌండ్ లైటింగ్, సాంకేతిక అభివృద్ధి తదితర పనులు ఉన్నాయని తెలిపారు.భువనగిరి పట్టణం హైదరాబాదుకు దగ్గరగా ఉన్నందున అభివృద్ధి పనులు ఎక్కువ చేయాల్సి ఉంటుందని తెలిపారు. భువనగిరికి బస్వాపూర్ 6 కిమోటర్ల దూరంలోనే ఉందని, అది కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని,అలాగే పోచంపల్లి ప్రపంచ హెరిటేజ్ విలేజ్ గుర్తించబడిందని, దీనిని కూడా సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధి పరచి పర్యాటకులను ఆకర్శించడం జరుగుతుందని తెలిపారు. బీబీనగర్ మండలంలోని మహదేవ్ పూర్ దేవాలయం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం క్రింద చేపట్టి అభివృద్ధి చేయాల్సి ఉందని, సంబంధిత మంత్రిత్వశాఖతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ..స్వదేశీ దర్శన్ 2.0 పథకం క్రింద దేశంలో 53 పనులకు ఈరోజు వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి ప్రారంభించారని, ఇందులో భువనగిరి కోట అభివృద్ధి పనులు కూడా ఉన్నాయని అన్నారు.అందులో భాగంగా భువనగిరి కోట మొదటి దశ అభివృద్ధి పనులను,ఏమేమి వసతులు కల్పించబడతాయో పవర్పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చూపించడం జరిగిందని, అలాగే జిల్లాలో యాదగిరిగుట్ట, కొలనుపాక, పోచంపల్లి తదితర పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చెందుతూ దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు పొందుతాయని, యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జడ్పిటిసి బీరుమల్లయ్య, అనూరాధ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ, కేంద్ర ప్రభుత్వ టూరిజం అసిస్టెంట్ డైరెక్టరు మౌతోశ్ నాస్కర్, రాష్ట్ర టూరిజం జనరల్ మేనేజరు ఎం.ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజరు నేత్ర, జిల్లా టూరిజం అధికారి ధనంజనేయులు, జిల్లా అధికారులు, హెరిటేజ్ సిబ్బంది కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, అంజయ్య, పర్యాటకులు, యువత పాల్గొన్నారు.



# తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు: పోలీస్ కమిషనర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మహాశివరాత్రి సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు.
కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన నిరుపేద బిడ్డ





**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)మార్చి07:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కొండంపేట గ్రామా వాసి నిరుపేద కుటుంబానికి చెందిన చిప్పలపెల్లి నాగరాజు తండ్రి భిక్షమయ్య, ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి భూగర్భ శాస్త్ర విభాగం నుండి భారతదేశంలోని మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని మద్దూరు మండలంలో తాగు మరియు నీటిపారుదల ప్రయోజనాల కోసం భూగర్భ జల సంభావ్య మండలాల అంచనా మరియు నాణ్యత అనే అంశం పై ప్రొఫెసర్ జి. ప్రభాకర్ సర్ మార్గదర్శకత్వంలో తన పరిశోదన పూర్తి చేసి నేడు డాక్టరేట్ సాధించాడు నాగరాజు డాక్టరేట్ పొందడం పట్ల గ్రామస్థులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేసారు

# సమానత్వం కోసం కాదు సమాన అవకాశాల కై పోరాడుదాం.




- టి ఎస్ యు టి ఎఫ్ బూర్గంపాడు ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు బూర్గంపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ పాఠశాల నుండి వరలక్ష్మి ఈ సభకు అధ్యక్షత వహించారు. మహిళల స్థితిగతులు చర్చిస్తూ మహిళాభివృద్ధికి జరిగిన పోరాటాలు కృషి వంటి వివరిస్తూ పలువురు ప్రసంగించారు. పురుషులతో పాటు అన్ని విషయాల్లోనూ సమాన అవకాశాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు వివిధ విషయాలలో ఇప్పటికే మహిళలు అనేక రకాల వివక్షతలకు గురవుతున్నారని ముఖ్యంగా విద్యారంగం ద్వారానే మహిళలు సంపూర్ణ అక్షరాస్యత ఉన్నత చదువులతో చురుకుగా ఉండడం ద్వారా సమానత్వ భావాలను తీసుకురాగలుగు తామని చెప్పారు. ఈ సభలో ప్రసంగించిన వారిలో... పద్మావతి, ఉషశ్రీ, ఉమాదేవి, శ్రీదేవి,సునీత, పరమేశ్వరి తదితరులు ఉన్నారు. మంగవేణి, జయశ్రీ, అనిత దివ్యచంద్రిక తదితరులు నాయకత్వం వహించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.సత్యనారాయణ, టి.రమేష్ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు...

# ఎరువుల దుకాణలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి కె అనురాధ



**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)మార్చి07:**
అడ్డగూడూర్ మండలం లోని పలు ఎరువుల దుకాణాలు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ ఫైవ్స్ యాప్ ద్వారా తనిఖీ చేసారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందులు అమ్మాలి అని సూచించారు. మరియు చిన్నపాడిశాల లో క్రాప బుకింగ్ ఎన్హాన్స్మెంట్ అప్ ద్వారా పంటలను పరిశీలించారు వారి వెంట మండల వ్యవసాయ అధికారి అరుణ చౌల్లరామారం వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత ఉన్నారు